# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



కొండపాక మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలలో పాల్గొన్న గౌడ సంఘం ప్రతినిధులు, నాయకులు

**కొండపాక, ఆగస్టు 18.( ఆంధ్రప్రభ );** మొఘల్ సామ్రాజ్య పాలకులపై తిరుగు బాటు చేసి అణగారిన వర్గాల నాయ కుడిగా చరిత్రకెక్కి గోల్కొండ కోటను ఏలిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు కొండ పాక మండలంలోని పలు గ్రామాలలో సోమవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగాయి. కొండపాక మండల కేంద్రంలో గౌడ సంఘాల సమితి రాష్ట్ర కో కన్వీనర్ అంబటి బాలచందర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలవూలలు నివాళి అర్పించారు. వెలికట్ట ఎక్స్ రోడ్డు వద్ద గౌడ సంఘం మండల అధ్యక్షుడు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయ కుడు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వ ర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలవూ లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తిమ్మా ఒడ్డిపల్లి లో జరిగిన కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం తో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలవూలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ భూస్వాముల అహంకారాన్ని అణచి, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి సొంతంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసి అణగారిన వర్గాల కోసం పాటుపడిన యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. బహుజనుల రాజ్యాధికారం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు అన్నారు. ఆయా కార్యక్రమాలలో దేవి రవీందర్ , రాములు గౌడ్, మహాదేవ్ గౌడ్, ర్యాగల దుర్గయ్య, బూర్గుల సురేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో సర్దార్ పాపన్న జయంతి వేడుకలు



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్

**గజ్వేల్, ఆగస్టు 18 (ఆంధ్ర ప్రభ):** రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని సవూజంలోని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానామస్) ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం అన్నారు. సోమవారం కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1708 సంవత్సరంలో సొంత సైన్యంతో గోల్కొండ రాజులపై తిరుగుబాటు చేయడంతో పాటు ఖిలాషాపూర్ కేంద్రంగా చేసుకొని రాజ్యపాలన సాగించారని తెలిపారు. ఇలాంటి మరుగున పడిన చరిత్రకారుల చరిత్రను వెలికి తీసే బాధ్యత నేటి యువత పైనే ఉందని ఆమె సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్, చరిత్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్. గణపతి రావు సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను సవివరంగా విద్యా ర్థు లకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ కెప్టెన్ భవాని, అకాడమీక్ కోఆర్డినేటర్ విజయ భా స్కర్ రెడ్డి, ఎస్. మహేందర్, డా క్టర్ ఎం. అలివేలు, డాక్టర్ రామ చం ద్రం, డాక్టర్ వి. వెంకటేశ్వర్లు, డాక్టర్ కవిత, డాక్టర్ పెద్దిరాజు, లక్ష్మీన ర్సయ్య, మార్కండేయ, లావణ్య, శివశంకర్, మమత, పద్మ, శిరీష, చాంద్, సాయి రమేష్, నగేష్, జబ్బర్ మరియు వి ద్యా ర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


**పేరు మార్పు కొరకు ధృవీకరణ**

**బసంత్‌పూర్ వెంకట నాగనందిని** యొక్క తండ్రి **మంగళ రఘుపతి,** నివాసం: 3-5-64/ఎఫ్, కార్పొరేషన్ (డిబిసి) ఆఫీసు దగ్గర, రాఘవేంద్ర నగర్ దగ్గర, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్ - 502001, అయన నేను ఇందుమూలంగా ప్రకటించునది ఏమనగా, ప్రస్తుతం నా కుమార్తె 9వ తరగతిలో చదువుకుంటున్నది, అన్ని ఉద్దేశ్యాల కొరకు ఆమె పేరును **బసంత్‌పూర్ వెంకట నాగనందిని** నుండి **బసంత్‌పూర్ వెంకట నాగతేజస్వినిగా** మార్చుటకు నేను నిర్ణయించాను.


# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

**వర్గల్, ఆగస్టు 18(ఆంధ్రప్రభ ):** నేను సైతం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మజీద్ పల్లి జై దుర్గా భవాని డ్రైవర్స్ అసోసియేషన్ సహాయ సహకారాలతో మజీద్ పల్లి గ్రామంలో (04) సీసీ కెమెరాలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు సోమవారం తొగుట సిఐ లతీఫ్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, దాతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన డ్రైవర్స్ అసోసియేషన్ మెంబర్లను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపినారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు ఉండి పని చెయ్యని గ్రామాలలో, సిసి కెమెరాలు లేని గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు మరియు రిపేర్ చేయడానికి డివిజన్ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవాని డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు యువకులు, విపిఓ భాస్కర్ రెడ్డి, ఎఎస్ఐ ప్రేమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ లతీఫ్

# భారీ వర్షానికి నిండిన చెరువులు, కుంటలు



చెరువులను పరిశీలిస్తున్న రెవన్యూ, వ్యవసాయాధికారులు

**వర్గల్, ఆగస్టు 18(ఆంధ్రప్రభ):** వర్గల్ మండలంలో భారీ వర్షం కురవడంతో చెరువులు కుంటలు నిండుకుండలా మారడంతో పాటు మత్తడలు దూకడంతో మొత్తం పంట పొలాలు గ్రామాలలోని వీధులు జలమయమయ్యాయి ఆదివారం రాత్రి ఎడతెరిపిలేని వర్షం కురువగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా నమోదైన 23.5 వర్షపాతం వర్గల్ మండలంలో నమోదైనట్లు అధికారులు అంచనా వేశారు కాగా వర్గల్ మండలం లోని అన్ని కుంటలు. చెరువులు అలుగు పారడంతో రహదారులన్నీ జలమయమయ్యాయి అలాగే ఇండ్లలోకి నీరు చేరడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అలాగే వాహన దారులు రహదారులపై ఇబ్బం దులను ఎదుర్కొన్నారు షాకారం అంబర్పేట్ మధ్యలో ఖాన్ చెరువు నీరు రహదారిపై పారడంతోరాకపోకలు స్తంభించాయి అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రమైన నాచారం వద్ద గల హల్దీ వాగు ఉధృతంగా ప్రవహించింది. మండలంలోని పలు ఇండ్లు దెబ్బతినగా భారీ ఎత్తున పంట నష్టం వాటిల్లింది. కాగా వర్షాల వల్ల పంట నష్టం ఎంత మేరలో జరిగిందని అంచనా వేయడం తో పాటు భారీ వర్షాలు నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించి అధిక వేగంతో ప్రవహిస్తున్న నీటిలోనికి వెళ్లకూడదని విద్యుత్తు పట్ల జాగ్రత్తలు వ్యవహరిస్తూ పురాతన ఇండ్లలో ఉండకూడదని రెవెన్యూ వ్యవసాయ అధికారులు పలు సూచనలు అందించారు.

# బస్టాండ్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- **బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి**

**గజ్వేల్, ఆగస్టు 18 (ఆంధ్ర ప్రభ ):** అసంపూర్తి దశలో ఉన్న ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్తతో కలిసి ఆయన ప్రజ్ఞాపూర్ బస్టాండ్ ను పరిశీలించారు. బస్టాండ్ నిర్మాణాన్ని సంబంధిత శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి పూర్తి చేయాలన్నారు. బస్టాండ్ నిర్మాణం కోసం కేటాయించిన నిధులను పునరుద్ధరించాలని సూచించారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గత కే సిఆర్ ప్రభుత్వ హయాంలో రూ 4 కోట్లు వెచ్చించి పనులు ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. ప్రజలు, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బీ ఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఈ నిధులు రద్దు చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పటికైనా పనులు ప్రారంభించి ఇబ్బందులు తొలగించాలన్నారు. అలాగే ప్రతినిత్యం వేలాది మందికి అవసరమయ్యే గజ్వేల్ బస్టాండ్ నిర్మాణ పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని, గజ్వేల్ అభివృద్ధి కోసం కేసీఆర్ మంజూరి చేసిన రూ 180 కోట్లు నిధులను విడు దల చేయాలని కోరారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్ మీరా, నేతలు మర్కంటి కనకయ్య ముదిరాజ్ , బొల్లారం ఎల్లయ్య, కుర్రే మహేందర్ రెడ్డి, రాజేశ్వర్ రావు, శ్రీరామ్ మల్లేశం, ఎల్ల వెంకటేష్, కుమ్మరి రమేష్, మన్నె వెంకట్, డాకని బిక్షపతి, కాటు కళ్యాణ్, సాయి తదితరులు ఉన్నారు.



ప్రజ్ఞాపూర్ బస్టాండ్ పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్ రెడ్డి తదితరులు


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28-08-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942515591 | హడారా క్రిష్ణ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

**సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**



APTUS

**ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్**

8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్‌పాక్, చెన్నై-600 010, ఫోన్ నెం.044-4565 0003

**స్వాధీనత ప్రకటన**

**అనుబంధం IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు **1. శ్రీమతి గౌడ లక్ష్మి, 2. శ్రీ గౌడ నాగరాజు మరియు 3. శ్రీ మాల దేవరాజు వారికి డిమాండ్ నోటీసు తేది: 22-05-2025** జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు గృహ మెరుగుపరుచు లోన్, లోన్ ఖాతా నెం.**AMEDAK0161254** కొరకు నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ.9,27,655/- (తొమ్మిది లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలుమరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరురూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **14వ రోజు ఆగస్టు, 2025న "లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **మొత్తం రూ.9,56,026/- (తొమ్మిది లక్షల యాభై ఆరు వేల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) 26-07-2025** నాటికి మరియు ఆపై వడ్డీ కొరకు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు.

హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్(8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకు రావడం జరుగుచున్నది.

**స్థిరాస్తి వివరణ**

దిగువ ఆస్తి యావత్తు: టి. మండలపూర్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, శంకరంపేట (ఆర్) మండలం, జిల్లా మెదక్, తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ ఎస్ఆర్ఓ రామయంపేట మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ వద్ద గల 407.25 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా నిర్మాణంలో మొత్తం విస్తీర్ణం 161.5 చ.గ.లలో ఇం.నెం. 1-4/79, పిటిఐఎన్ నెం. 320691900170 కలిగిన ఆర్‌సిసి. **సరిహద్దులు: ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ఎస్. అంజయ్య యొక్క ఇల్లు, **తూర్పు:** కుర్మ పరుషరాములు యొక్క ఇల్లు, **పడమర:** కుర్మ మల్లేశం యొక్క ఇల్లు.

**తేది : 14-08-2025**
**ప్రదేశం: టి. మండలపూర్**

**సం/- అధీకృత అధికారి, ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్**